# Global Applied Mathematics Conference RAAM 2026 at IIT Hyderabad, Brought Together Global Mathematics Community

## Highlights

- 700+ research papers submitted from 190+ institutions across 13 countries and four continents
- Leading researchers discuss advances in AI, Healthcare, Mathematical modelling and Computational Sciences
- Nearly half the participants represent premier institutions including IITs, IISc, IISERs, NITs, IIITs and Central Universities
- Conference strengthens global collaborations in Applied Mathematics and interdisciplinary research

**Hyderabad, July 14, 2026:** The Indian Institute of Technology Hyderabad (IITH) has hosted the **4th International Conference on Recent Advances in Applied Mathematics (RAAM 2026)** from **July 6–8, 2026**, bringing together leading Mathematicians, Researchers, Academicians, and Young scholars from across the globe to discuss emerging developments in Applied Mathematics and its transformative role in Science, Engineering, Healthcare, Artificial Intelligence, and technology.

Organised by the **Department of Mathematics, IIT Hyderabad**, the three-day international conference has witnessed an overwhelming global response, receiving **more than 700 research paper submissions from over 190 institutions across 13 countries spanning four continents**. Nearly half of the participating institutions are India's premier Centrally Funded Technical Institutions, including IITs, IISc, IISERs, NITs, IIITs, and Central Universities, making RAAM 2026 one of the largest international gatherings in Applied Mathematics hosted by IIT Hyderabad.
The conference was inaugurated by **Prof. B S Murty, Director, IIT Hyderabad**, in the presence of **Prof. P. V. S. N. Murthy, IIT Kharagpur**, Guest of Honour; **Prof. G. Ramesh**, Head, Department of Mathematics and Chairman, RAAM 2026, **IIT Hyderabad**; and conveners **Prof. C. S. Sastry, Prof. Vikas Krishnamurthy, and Prof. Jyotirmoy Rana**, **IIT Hyderabad.**

RAAM 2026 serves as a premier international platform for presenting cutting-edge research across diverse areas of Applied Mathematics, including Mathematical modelling, Computational Mathematics, Optimisation, Medical imaging, Data Science, Artificial intelligence, Machine learning, and interdisciplinary applications that address contemporary scientific and societal challenges. The conference also provides opportunities for young researchers to interact with globally renowned experts, fostering collaborations that transcend institutional and geographical boundaries.

Speaking at the inaugural session, **Prof. B S Murty, Director, IIT Hyderabad**, said: *"Conferences like RAAM create an ecosystem where ideas from diverse disciplines converge to generate impactful solutions. It is encouraging to witness researchers from across the world coming together to explore applications of Mathematics in emerging areas such as Artificial Intelligence, Healthcare, Advanced Engineering, and data-driven technologies. I hope RAAM 2026 will foster lasting collaborations and inspire the next generation of Scientists."*

The conference features keynote lectures by internationally acclaimed Mathematicians, invited talks by distinguished researchers, parallel technical sessions, and presentations by young scholars, providing an important platform for exchanging ideas and showcasing recent advances in Applied Mathematics. Continuing the legacy of previous editions held in Dubai, Varanasi, and Colombo,

RAAM 2026 further strengthens IIT Hyderabad's growing reputation as a global destination for high-impact research, international collaboration, and academic excellence in Mathematical Sciences.

The event reflects IIT Hyderabad's continued commitment to advancing interdisciplinary research and creating platforms where Mathematics intersects with Engineering, Computing, Healthcare, and emerging technologies to address real-world challenges. As one of India's fastest-growing technology institutions, IIT Hyderabad continues to foster an ecosystem that brings together academia, industry, and global research communities to drive innovation for societal impact.

**About RAAM 2026 :**

The **4th International Conference on Recent Advances in Applied Mathematics (RAAM 2026)** is an annual international conference organised by the Department of Mathematics, IIT Hyderabad. Following successful editions at **BITS Pilani Dubai (2023), IIT (BHU) Varanasi (2024), and the University of Colombo (2025)**, RAAM 2026 continues its mission of promoting collaboration, knowledge exchange, and cutting-edge research in Applied Mathematics and interdisciplinary sciences through participation from researchers across academia, industry, and research organisations worldwide.

**About IITH:**

IITH, established in 2008, has reached a respectable position in academics, research, technology development, and Start-ups in a short span of 17+ years. In the National Institutional Ranking Framework (NIRF-2025), IITH is ranked 7th among Engineering institutes (crossing a first-generation IIT this year), and is ranked 6th in Innovation, while it has maintained its rank within the top 10 Engineering Institutes ever since NIRF was launched. IITH is ranked 588th in the QS World University Rankings 2027 and 270th in the QS Asian University Rankings 2026 (123rd globally in citations per faculty). IITH has recorded a major leap in the QS World University Rankings by Subject 2026, entering the global Top 400 in Engineering & Technology with a rank of 395, marking a sharp improvement from the 501–550 band in 2025. IITH secured 46 positions by 31 faculties in the Stanford /Elsevier Global Top 2% Scientists list 2025 across two categories. IITH has been striving for excellence with a motto of "Inventing & Innovating in Technology for Humanity (IITH)".

With 345+ full-time Faculty, 350+ non-teaching Staff and 5,660+ Students (PG+PhD students accounting for about 60%), IITH has a strong research focus with 5730+ R&D Projects worth of Rs. 1824+ Cr (Rs. 245+ Cr funding in 2025-26), 13,740+ Publications, 2,76,400+ Citations, 163 h-index, 778 Patents (250 Patents in 2025, i.e., 0.75 patents per faculty in 2025, making it possibly the best Indian institute in terms of patents filed per faculty in a year), and about 299 Start-ups (that have generated 1100+ jobs with a revenue of Rs. 1500+ Cr).

The thrust areas of research at IITH are: Next-Generation Telecommunications, Autonomous Navigation, Robotics & Intelligent systems, Semiconductors & Devices, Additive Manufacturing, Advanced Materials & Critical Minerals, Materials characterisation, Catalysis, Healthcare, Energy, Sustainability, Climate Change, Smart Mobility, EV technology, Quantum technologies, Computational Engineering, Design, AR/VR, Waste management, and Rural development.

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** *https://www.iith.ac.in/* **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**

ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన గ్లోబల్ అప్లైడ్ మ్యాథమెటిక్స్ సదస్సు **'RAAM 2026'** ప్రపంచ గణితశాస్త్ర పరిశోధకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది.

ముఖ్యాంశాలు

• 13 దేశాలు, నాలుగు ఖండాలకు చెందిన 190కు పైగా విద్యా, పరిశోధనా సంస్థల నుంచి 700కు పైగా పరిశోధనా పత్రాలు అందాయి.

• కృత్రిమ మేధస్సు (AI), ఆరోగ్య సంరక్షణ, గణిత నమూనాల రూపకల్పన (Mathematical Modelling) మరియు కంప్యూటేషనల్ సైన్సెస్ రంగాల్లో తాజా పురోగతులపై ప్రముఖ పరిశోధకుల చర్చలు.

• పాల్గొన్న సంస్థల్లో దాదాపు సగం భారతదేశంలోని ప్రముఖ కేంద్ర ప్రభుత్వ సాంకేతిక విద్యాసంస్థలైన ఐఐటీలు, ఐఐఎస్సీ, ఐఐఎస్ఈఆర్‌లు, ఎన్ఐటీలు, ఐఐఐటీలు మరియు కేంద్ర విశ్వవిద్యాలయాలే.

• అనువర్తిత గణితం మరియు బహుళశాఖల పరిశోధనల్లో అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేసిన సదస్సు.

---

హైదరాబాద్, జులై **14, 2026:** భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (IIT Hyderabad - IITH)లో జులై **6** నుంచి **8, 2026** వరకు నిర్వహించిన అనువర్తిత గణితంలో తాజా పురోగతులపై నాలుగో అంతర్జాతీయ సదస్సు **(4th International Conference on Recent Advances in Applied Mathematics – RAAM 2026)** ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ గణిత శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యావేత్తలు మరియు యువ పరిశోధకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. శాస్త్రం, ఇంజినీరింగ్, ఆరోగ్య సంరక్షణ, కృత్రిమ మేధస్సు (AI) మరియు సాంకేతిక రంగాల్లో అనువర్తిత గణితం పోషిస్తున్న కీలక పాత్రతో పాటు ఈ రంగంలో వస్తున్న తాజా పరిణామాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించారు.

ఐఐటీ హైదరాబాద్ గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మూడు రోజుల అంతర్జాతీయ సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. నాలుగు ఖండాలకు చెందిన 13 దేశాల్లోని 190కు పైగా విద్యా, పరిశోధనా సంస్థల నుంచి **700**కు పైగా పరిశోధనా పత్రాలు అందాయి. పాల్గొన్న సంస్థల్లో దాదాపు సగం భారతదేశంలోని ప్రముఖ కేంద్ర ప్రభుత్వ సాంకేతిక విద్యాసంస్థలైన ఐఐటీలు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ **(IISc),** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ **(IISERs),** నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ **(NITs),** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ **(IIITs)** మరియు కేంద్ర విశ్వవిద్యాలయాలు కావడం విశేషం. ఈ నేపథ్యంలో **RAAM 2026**, ఐఐటీ హైదరాబాద్ నిర్వహించిన అనువర్తిత గణిత శాస్త్ర రంగంలోని అతిపెద్ద అంతర్జాతీయ సదస్సులలో ఒకటిగా నిలిచింది.

ఈ సదస్సును ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ ఖరగ్‌పూర్‌కు చెందిన ప్రొఫెసర్ పి.వి.ఎస్.ఎన్. మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే ఐఐటీ హైదరాబాద్ గణితశాస్త్ర విభాగాధిపతి, **RAAM 2026** చైర్మన్ ప్రొఫెసర్ జి. రమేష్, సదస్సు కన్వీనర్లు ప్రొఫెసర్ సి.ఎస్. శాస్త్రి, ప్రొఫెసర్ వికాస్ కృష్ణమూర్తి, ప్రొఫెసర్ జ్యోతిర్మయ్ రాణా తదితరులు పాల్గొన్నారు.

**RAAM 2026** అనేది అనువర్తిత గణితశాస్త్రంలోని అత్యాధునిక పరిశోధనలను ప్రపంచ వేదికపై ప్రదర్శించే ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సు. ఇందులో **గణిత నమూనాల రూపకల్పన (Mathematical Modelling), కంప్యూటేషనల్ గణితం (Computational Mathematics), ఆప్టిమైజేషన్, వైద్య చిత్రీకరణ (Medical Imaging), డేటా సైన్స్, కృత్రిమ మేధస్సు (Artificial Intelligence), యంత్ర అభ్యాసం (Machine Learning)**తో పాటు సమకాలీన శాస్త్రీయ, సామాజిక సవాళ్లకు పరిష్కారాలను అందించే బహుళశాఖల అనువర్తనాలపై అత్యాధునిక

పరిశోధనలు ప్రదర్శించబడుతున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత నిపుణులతో యువ పరిశోధకులు ప్రత్యక్షంగా మమేకమై, సంస్థలు మరియు దేశాల సరిహద్దులను దాటి పరిశోధనా భాగస్వామ్యాలను ఏర్పరుచుకునేందుకు ఈ సదస్సు విలువైన అవకాశాన్ని కల్పిస్తోంది.
ప్రారంభోత్సవ సభలో ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ, *"RAAM వంటి సదస్సులు వివిధ శాస్త్ర విభాగాలకు చెందిన ఆలోచనలు ఒకే వేదికపై కలిసివచ్చి సమాజానికి ఉపయోగపడే వినూత్న పరిష్కారాలకు దారి తీసే పరిశోధనా వాతావరణాన్ని సృష్టిస్తాయి. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన పరిశోధకులు కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ, ఆధునిక ఇంజినీరింగ్, డేటా ఆధారిత సాంకేతికతలు వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో గణితశాస్త్ర అనువర్తనాలపై చర్చించడం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. RAAM 2026 దీర్ఘకాలిక అంతర్జాతీయ భాగస్వామ్యాలకు బాటలు వేయడంతో పాటు భావి శాస్త్రవేత్తలకు స్ఫూర్తినిస్తుందని నేను ఆశిస్తున్నాను"* అని పేర్కొన్నారు.
ఈ సదస్సులో ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్తల ముఖ్యోపన్యాసాలు **(Keynote Lectures)**, ప్రముఖ పరిశోధకుల ఆహ్వానిత ప్రసంగాలు, సమాంతర సాంకేతిక సెషన్లు (Parallel Technical Sessions), యువ పరిశోధకుల పరిశోధనా పత్రాల ప్రదర్శనలు నిర్వహించబడుతున్నాయి. అనువర్తిత గణితశాస్త్రంలో తాజా పురోగతులను పంచుకోవడంతో పాటు శాస్త్రీయ ఆలోచనల పరస్పర మార్పిడికి ఇది ఒక కీలక వేదికగా నిలుస్తోంది.
గతంలో దుబాయ్, వారణాసి, కొలంబో నగరాల్లో విజయవంతంగా నిర్వహించిన RAAM సదస్సుల వారసత్వాన్ని కొనసాగిస్తూ, **RAAM 2026** ఐఐటీ హైదరాబాద్‌ను గణిత శాస్త్ర రంగంలో అత్యున్నత పరిశోధన, అంతర్జాతీయ భాగస్వామ్యాలు మరియు విద్యా అత్యుత్తమతకు ప్రపంచస్థాయి కేంద్రంగా మరింత బలోపేతం చేసింది.
ఈ సదస్సు ద్వారా గణితశాస్త్రాన్ని ఇంజినీరింగ్, కంప్యూటింగ్, ఆరోగ్య సంరక్షణ మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలతో అనుసంధానించి వాస్తవ ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలను అందించే అంతరశాఖ పరిశోధనలకు ఐఐటీ హైదరాబాద్ ఇస్తున్న ప్రాధాన్యం మరోసారి స్పష్టమైంది. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రముఖ సాంకేతిక విద్యాసంస్థలలో ఒకటైన ఐఐటీ హైదరాబాద్, సమాజాభివృద్ధికి దోహదపడే ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు విద్యాసంస్థలు, పరిశ్రమలు మరియు అంతర్జాతీయ పరిశోధనా వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే సమగ్ర పరిశోధనా పర్యావరణాన్ని నిరంతరం అభివృద్ధి చేస్తోంది.

## RAAM 2026 గురించి:

**అనువర్తిత గణితశాస్త్రంలో తాజా పురోగతులపై నాలుగో అంతర్జాతీయ సదస్సు (4th International Conference on Recent Advances in Applied Mathematics – RAAM 2026)**ను ఐఐటీ హైదరాబాద్ గణితశాస్త్ర విభాగం ప్రతి సంవత్సరం నిర్వహిస్తోంది. 2023లో బిట్స్ పిలానీ – దుబాయ్ క్యాంపస్, 2024లో ఐఐటీ **(బీహెచ్‌యూ),** వారణాసి, 2025లో కొలంబో విశ్వవిద్యాలయంలో విజయవంతంగా నిర్వహించిన అనంతరం, **RAAM 2026** తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు, పరిశ్రమలు మరియు పరిశోధనా సంస్థలకు చెందిన పరిశోధకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, అనువర్తిత గణితశాస్త్రం మరియు అంతరశాఖ శాస్త్రాల్లో సహకార పరిశోధనలు, విజ్ఞాన మార్పిడి మరియు అత్యాధునిక పరిశోధనలను ప్రోత్సహించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యం.

## ఐఐటీ హైదరాబాద్ గురించి

2008లో స్థాపించబడిన భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (IITH), కేవలం 17 సంవత్సరాల వ్యవధిలోనే విద్యా, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి మరియు స్టార్టప్‌ల రంగాల్లో విశిష్ట స్థాయిని సాధించింది. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (NIRF-2025)లో ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో ఐఐటీ హైదరాబాద్ 7వ స్థానాన్ని (ఈ ఏడాది తొలి తరం ఐఐటీలలో ఒకదాన్ని అధిగమిస్తూ) మరియు ఇన్నోవేషన్ విభాగంలో 6వ స్థానాన్ని సాధించింది. NIRF ప్రారంభమైనప్పటి నుంచి దేశంలోని టాప్-10 ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో తన స్థానాన్ని నిలబెట్టుకుంటూ వస్తోంది.

QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2027లో IITH ప్రపంచవ్యాప్తంగా 588వ స్థానాన్ని, QS ఆసియన్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో 270వ స్థానాన్ని పొందింది. అధ్యాపకుడికి లభించిన పరిశోధన ఉల్లేఖనాల (Citations per Faculty) పరంగా ప్రపంచవ్యాప్తంగా 123వ స్థానంలో నిలిచింది. QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ బై సబ్జెక్ట్ 2026లో ఇంజినీరింగ్ & టెక్నాలజీ విభాగంలో ప్రపంచ టాప్-400లో 395వ స్థానాన్ని సాధించడం ద్వారా, 2025లోని 501–550 స్థాయి నుంచి గణనీయమైన పురోగతిని నమోదు చేసింది.

స్టాన్‌ఫోర్డ్/ఎల్సివియర్ గ్లోబల్ టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితా–2025లో ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన 31 మంది అధ్యాపకులు రెండు విభాగాల్లో మొత్తం 46 స్థానాలను సాధించారు. “మానవాళి కోసం సాంకేతికతలో ఆవిష్కరణలు మరియు నవకల్పనలు” (*Inventing & Innovating in Technology for Humanity – IITH*) అనే నినాదంతో సంస్థ అత్యుత్తమత వైపు నిరంతరం కృషి చేస్తోంది.

345 మందికి పైగా పూర్తి స్థాయి అధ్యాపకులు, 350 మందికి పైగా బోధనేతర సిబ్బంది, 5,660 మందికి పైగా విద్యార్థులతో (వీరిలో సుమారు 60 శాతం పీజీ మరియు పీహెచ్‌డీ విద్యార్థులు), ఐఐటీ హైదరాబాద్ పరిశోధనకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. సంస్థలో రూ.1,824 కోట్లకు పైగా విలువైన 5,730కి పైగా పరిశోధన మరియు అభివృద్ధి (R&D) ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. 2025–26లో మాత్రమే రూ.245 కోట్లకు పైగా పరిశోధన నిధులు సమకూరాయి. ఇప్పటివరకు 13,740కి పైగా పరిశోధనా ప్రచురణలు, 2,76,400కి పైగా ఉల్లేఖనలు (Citations), 163 హెచ్-ఇండెక్స్, 778 పేటెంట్లు నమోదయ్యాయి. 2025లో మాత్రమే 250 పేటెంట్లు దాఖలు చేయడం ద్వారా ఒక్కో అధ్యాపకుడికి సగటున 0.75 పేటెంట్లు నమోదు చేసి, సంవత్సరానికి అధ్యాపకుడికి అత్యధిక పేటెంట్లు దాఖలు చేసే భారతీయ విద్యాసంస్థలలో అగ్రగామిగా నిలిచే అవకాశాన్ని IITH సాధించింది. అదనంగా, సుమారు 299 స్టార్టప్‌లను ప్రోత్సహించడం ద్వారా 1,100కు పైగా ఉద్యోగాలను సృష్టించడంతో పాటు రూ.1,500 కోట్లకు పైగా ఆదాయాన్ని అందించే స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసింది.

ఐఐటీ హైదరాబాద్‌లో ప్రధాన పరిశోధనా రంగాలు తదుపరి తరం టెలికమ్యూనికేషన్లు, స్వయంచాలక నావిగేషన్, రోబోటిక్స్ మరియు మేధో వ్యవస్థలు, సెమీకండక్టర్లు మరియు పరికరాలు, అడిటివ్ తయారీ, అధునాతన పదార్థాలు మరియు కీలక ఖనిజాలు, పదార్థాల విశ్లేషణ (మెటీరియల్స్ క్యారెక్టరైజేషన్), ఉత్ప్రేరక శాస్త్రం (క్యాటలిసిస్), ఆరోగ్య సంరక్షణ, ఇంధన రంగం, స్థిరమైన అభివృద్ధి, వాతావరణ మార్పులు, స్మార్ట్ మొబిలిటీ, ఎలక్ట్రిక్ వాహన (EV) సాంకేతికత, క్వాంటమ్ సాంకేతికతలు, కంప్యూటేషనల్ ఇంజినీరింగ్, డిజైన్, ఆగ్మెంటెడ్ రియాలిటీ (AR), వర్చువల్ రియాలిటీ (VR), వ్యర్థాల నిర్వహణ మరియు గ్రామీణాభివృద్ధి.

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** ***https://www.iith.ac.in/*** **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**